ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

# జోగులాంబ గద్వాల జిల్లా పుణ్యక్షేత్రాల స్థలపురాణ, పర్యాటక ప్రాంతాల పరిశీలన

భూచంద్ర
తెలుగు ఉపన్యాసకులు, కృష్ణవేణి జూనియర్ కళాశాల, జోగులాంబ గద్వాల్.
buchandra0502@gamil.com

Received: 08/08/2026
Article Accepted: 10/09/2026
Published Online: 13/09/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.3.184

## ఉపోద్ఘాతం

జోగులాంబ గద్వాల జిల్లా ఉమ్మడి మహాబూబ్ నగర్ నుండి తెలంగాణరాష్ట్ర నూతన జిల్లాల ఏర్పాటు క్రమములో భాగంగా విడిపోయి ఏర్పడిన నూతన జిల్లాల్లో జోగులాంబ గద్వాల జిల్లా ఒకటి. ఈ జిల్లాలో అనేక పుణ్యక్షేత్రాలు పర్యాటక ప్రదేశాలు, దర్శనీయ ప్రాంతాలు అనేకం కలవు. భాషాపరంగా జనుల ఆచార సంప్రదాయాల పరంగా కొంత వైవిధ్యాన్ని సంతరించుకున్న జిల్లా ఇది.

కృష్ణవేణి మరియు తుంగభద్ర అనే రెండు నదుల మధ్యలో పాడిపంటలకు నెలవై వ్యవసాయాధారితమైన ప్రజలు ఎక్కువగా జీవించే ప్రాంతమిది. ఈ జిల్లాయందు భక్తి భావుకతలకు కొదువ లేదనకుండా అనేక పుణ్యక్షేత్రాలు సందర్శనీయ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. వాటిలో భాగంగా మనం ఇప్పుడు కొన్ని పుణ్యక్షేత్రాలు వాటి క్షేత్రస్థలపురాణ ప్రాశస్త్యం గురించి తెలుసుకుందాం.

**ముఖ్య పదాలు**: జోగులాంబ గద్వాల జిల్లా,పుణ్యక్షేత్రాలు,పర్యాటక ప్రదేశాలు,ఆచార సంప్రదాయాలు, క్షేత్రస్థల పురాణ ప్రాశస్త్యం

## అలంపురం (జోగులాంబ దేవస్థానం)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి దాదాపు 60 కి. మీ. దూరంలో కృష్ణాతుంగభద్ర సంగమ ప్రాంతంలో శ్రీశైల పశ్చిమ ద్వారంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం అత్యంత ప్రాచీనమైనది. అష్టాదశ శక్తి పీఠం కూడా. క్రీ. శ. 6వ శతాబ్దంలో బాదామీ చాళుక్యులచే ఈ ఆలయం నిర్మింపబడినది. అత్యద్భుతమైన శిల్ప నిర్మాణములతో, చిత్రకళ గోపురాలతో నిర్మింపబడిన ఆలయ సముదాయాలు ఇక్కడ దర్శనమిస్తాయి. 9వ శతాబ్దం కాలంలో జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులు వారు ఇక్కడ శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠ చేశారని ప్రతీతి. స్థల

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

పురాణం ప్రకారం శివుని భార్య సతీదేవి తండ్రి దక్షుడు. తను చేసిన యజ్ఞానికి శివుణ్ణి పిలవలేదు. తన తండ్రే కదాని వచ్చిన సతీదేవి యజ్ఞవాటికలో అవమానింపబడి, ప్రాణత్యాగం చేస్తుంది. ఇది తెలిసిన మహాశివుడు సతీదేవి మృతదేహాన్ని భుజాన వేసుకొని ప్రళయకాల రుద్రునిలా తాండవం చేస్తుండగా శ్రీ మహావిష్ణువు తన సుదర్శన చక్రంతో సతీదేవి దేహాన్ని ఖండిస్తాడు. అలా ఖండించిన దేహ భాగాలు పద్దెనిమిది ప్రదేశాల్లో పడి అవి నేడు శక్తి పీఠాలుగా విరాజిల్లుతున్నాయి. అలా సతీదేవి ఊర్ధ్వంతం పడిన చోటుగా జోగుళాంబ క్షేత్రం వెలసినది. అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవ శక్తి పీఠంగా జోగుళాంబ అమ్మవారు ఉగ్ర స్వరూపిణిగా దర్శనమిస్తుంది. అమ్మవారిని రౌద్రవీక్షలోచని, ఆలంపుర స్థితమాత, స్వరార్థ ఫలద అని ప్రార్థిస్తారు. ఆలయ ప్రాంగణంలో శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయం. నవబ్రహ్మ, సంగమేశ్వరాలయం, పాపనాశిని చూడదగినవి. మహాశివరాత్రికి ఇక్కడ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. భక్తులకు రక్షణనిచ్చి వారిని వారి గృహాలను కాపాడే దేవతగా, వాస్తుదోషాలు పోగొట్టి చండిగా, దుష్టశక్తుల నుండి కాపాడే దేవతగా అమ్మవారిని కొలుస్తారు. ఈ క్షేత్రంలో ఆలయ గోపురానికి మించి ఇళ్ళ నిర్మాణం జరుగకపోవడం మరో ముఖ్య విశేషంగా చెప్పుకోవచ్చు.

**జమ్ములమ్మ దేవాలయం (జమ్మిచేడు)**

జిల్లా కేంద్రానికి సమీపంలోని 3 కి. మీ. పరిధిలో ఉన్న జమ్మిచేడు గ్రామంలో వెలసిన దేవత జములమ్మ. ఎంతో మహిమాన్విత శక్తి కలిగిన తల్లి అని భక్తుల విశ్వాసం. ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు సరిహద్దు రాష్ట్రాలైన ఆంధ్ర, కర్ణాటక ప్రజలు ఆరాధ్యదైవంగా భావిస్తారు. పూర్వం పోతులపాడుగా పేరున్న నేటి జమ్మిచేడు శివారులోని ఈత వనం వద్ద ఉన్న వ్యవసాయ భూమిలో ఒక రైతు నాగలితో దున్నే క్రమంలో నాగాలిపై ఒక పెద్ద రాయి నుంచి సాయంత్రం వరకూ పొలం దున్ని అక్కడే నాగలి వదిలి పెట్టి ఇంటికి వెళ్లి మరునాడు వచ్చి చూస్తే నాగలిపై ఉంచినరాయి కనబడలేదు. నిన్న కనిపించిన స్థలంలోనే కనబడింది. దీంతో ఆశ్చర్యపోయి మళ్ళీరాయి తెచ్చి నాగలిపై ఉంచి పొలం దున్ని ఇంటికి వెళ్ళాడు. ఆ మరునాడు కూడా రాయి యథాస్థానంలో ఉండడాన్ని గమనించి ఆ విషయాన్ని గ్రామస్థులకు చెప్పి వారు పరిశీలించి చూడగా రాత్రి సమయంలో ఆ రాయి వెలుగులు విరజిమ్ముతూ వెళ్లి తిరిగి యథాస్థానంలో నిలిచింది. ఆ మహిమ చూసిన పిదప గ్రామస్థులు ఆ చోట ఆలయాన్ని నిర్మించి పూజలు చేయడం ఆరంభించారు. అదే నేటి జమ్ములమ్మ దేవాలయం. ఆ ఆలయం జమ్ములమ్మ రిజవార్వాయర్ మధ్యలో ఆహ్లాదకర వాతావరణంలో ఆలయం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రతీ సంవత్సరం జాతర

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

జరుగుతుంది. ప్రతి మంగళవారం వేలాదిమంది భక్తులు మేకపోతులను అమ్మవారికి బలి ఇచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఇక్కడ అమ్మవారి ఆలయంలో పరశురామ ఆలయం కూడా ప్రసిద్ధిపొందింది.

**గద్వాల (శ్రీ స్వయంభూ లక్ష్మీ చెన్నకేశవాలయం)**

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రం. కృష్ణతుంగభద్రల నడుమ పుణ్యస్థలం ఈ ప్రాంతాన్ని నడిగడ్డ అని సామాన్యులు పిలువగా మహ్మదీయులు "దో ఆబ్" అని పిలిచారు.

ప్రధానంగా గద్దవాలిన చోటు గద్వాలగా కొందరు గద, వాలము ఆయుధాలుగా ధరించి సోమనాద్రి భూపాలుడు పరిపాలన చేశాడని అందువల్ల ఈ ప్రాంతానికి గద్వాల అనే పేరు వచ్చిందని మరికొందరి అభిప్రాయం. గద్వాల కోటను నిర్మించినది సోమనాద్రి భుపాలుడే.

క్రీ. శ. 1663-1712లో పెద్ద సోమభూపాలుడు రాజ్యానికి వచ్చాడు. ఇతడే గద్వాల కోట నిర్మాత. ఇతడు శోభనాద్రిగాను, జానపద కవులచే నల్ల సోమనాద్రిగా పిలవబడే పెద్దసోమభూపాలుడు గద్వాల సంస్థాన రాజులలో ప్రసిద్ధి. 1695-1705 కాలంలో గద్వాల పేరు రావడానికి ఒక కథ వాడుకలో ఉంది. తన రాజ్య విస్తరణకోసం ప్రయత్నిస్తుంటే కోట నిర్మించాలని అందులో చెన్నకేశవుడు కలలో కనిపించి ఎక్కడ గద్దలు వాలి ఉంటాయో ఆ ప్రాంతం కోట నిర్మాణానికి అనువైనదని చెప్పడంతో రాజు గుర్రం మీద బయలుదేరి ఇప్పటికే ఈ గద్వాల ప్రాంతంలో గద్దలు వాలి ఉండటం చూసి అక్కడ ఆ కోటను నిర్మించాడని చెపుతారు. కోటలో చెన్నకేశవస్వామి ఆలయాన్ని నిర్మించాడానికి మునుపే కూలిపోయేదని దానికి ఎవరినైన నరబలి ఇస్తే తప్ప నిలబడదు అని తెలుసుకొని కేశవుడు అనే ఒక బ్రాహ్మణుడిని ఆ కోట ముందు బలి ఇవ్వగా ఆ కోట నిలబడిందని ఆ దోషపరిహారార్థం కోటలో చెన్నకేశవస్వామిని ప్రతిష్ఠించారని ప్రతీతి. ఇక్కడ ప్రతిసంవత్సరం కార్తీక శుద్ధ పౌర్ణమి నాడు ఇక్కడ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం కార్తీక శుద్ధ పౌర్ణమికి కవి పండితులను రప్పించి సభలోకి వచ్చేదారిలో తెల్లని బట్టలు పరిచి వాళ్ళు వచ్చిపోయిన తరువాత వాళ్ల బట్టల మీద సేకరించిన ధూళిని కుంకుమలో కలిపి, స్నానంతరం శిరోబాగంలో బొట్టుగా పెట్టుకునేవారు మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ. కవులకు పండితులకు ఇక్కడ దొరికిన గౌరవం తెలుగు దేశంలో మరెక్కడ కూడా దొరకలేదు. ఈ సంస్థానంలో మామూలు కవులనుండి మహాకవుల దాక సాహిత్య అభివృద్ధికి కృషిచేశారు. "విద్వత్ గద్వాల"గా పేరుగాంచిన గద్వాల సంస్థానంలో అవధానాలు, సాహిత్య సభలు, నిర్వహించిన గద్వాల సంస్థానం బారతదేశ సంస్థానాలలో పేరెన్నికగన్నది. కోట లోపల తూర్పువైపు బురుజున తాయమ్మదేవత కొలువై ఉన్నది. ప్రతి మంగళవారం భక్తులు పూజలు చేస్తారు. చెన్నకేశవ స్వామి గుడిముందు ఆంజనేయస్వామి ఆలయం ఉన్నది. ఇటీవలే మంత్రాలయ పీఠం వారిచే రామాలయం

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

కూడా పునః ప్రారంభమయినది. సంస్థానాధీశుల తదనంతరం నుండి విద్యాభివృద్ధికోసం ఇంటర్, డిగ్రీ తరగతులు నిర్వహింపబడుతున్నాయి.

**చింతరేవుల (శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం)**

జోగుళాంబ గద్వాల జిల్లాలో ప్రసిద్ధిపొందిన ఆలయాల్లో చింతరేవుల ఆంజనేయస్వామి దేవాలయం ఒకటి. గద్వాల పట్టాణానికి పశ్చిమాన సుమారు 12 కి. మీ. దూరంలో కృష్ణానది తీరంలో జూరాల ప్రాజెక్టు సమీపంలో వెలసిన ప్రాచీన ఆలయం ఇది. శ్రీ చింతరేవుల ఆంజనేయ స్వామి ఆలయం చింత అనగా కోరిక. ఈ ఆంజనేయుడు చింతలను (కోరికలను) తీరుస్తాడు అని చెబుతారు. ఐదు వందల సంవత్సరాలకు పూర్వం చంద్రికాచార్యులు అనే వ్యాసరాయలు ఈ స్వామిని ప్రతిష్ఠించినట్లు ప్రతీతి. ఇక్కడ వెలసిన స్వామి ఊర్ధ్వదృష్టి కలవాడని. ఈ ప్రతిమలో ఉగ్రత్వం ఉంటుందని అందుకే ఈ స్వామికి "భీమ రాయుడు" అనే పేరు కూడా ఉన్నట్లు చెబుతారు. స్వామి ఉగ్రత్వం కారణంగా పూజలు నిర్వహించే పూజారులు అకాల మరణం చెందేవారని ఇది తెలిసిన మొదలుకల్లు నివాసి అయిన శేషదాసులవారు ఈ ఆలయానికి వచ్చి కొంతకాలం తపస్సు చేసి స్వామివారి ఉగ్రత్వాన్ని శాంతింపచేశారని నాటి నుండి పూజారుల మరణాలు అగినాయని చెబుతారు. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ తదియ మొదలుకొని సప్తమి వరకు ఐదు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి.

**బీచుపల్లి (శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం)**

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రానికి 15 కి.మీ దూరంలో ఉన్నటువంటి అలాగే జాతీయ రహదారికి సమీపంలోనే పావన కృష్ణానది తీరాన వెలసిన క్షేత్రం బీచుపల్లి. అత్యంత పురాతన చారిత్రిక నేపథ్యం గల పుణ్యస్థలం ఇది. క్రీ. పూ. 902లో చోడబల్లి దేవుడు అనే రాజు విశ్వనాథ దేవుడనే వ్యక్తికి ఈ ప్రాంతాన్ని దానం ఇచ్చినట్లుగా ఇక్కడ శిలా శాసనాల ద్వారా తెలుస్తున్నది. ఈ ఆలయాన్ని గద్వాల సంస్తానాధీశులు కట్టించారు.

శ్రీకృష్ణ దేవరాయల గురువైన వ్యాస రాయల వారు ఈ క్షేత్రంలో ఆంజనేయస్వామిని ప్రతిష్ఠ చేసినట్లు చరిత్ర చెబుతుంది. ఆలయంలో బోయలు పూజారులై స్వామిని అర్చిస్తారు. దానికి కారణం స్వామిని ప్రతిష్ఠ చేసిన తరువాత నా తొలి దర్శనం ఎవరు చేసుకుంటారో వారే ఇక్కడ పూజార్హత గలవారని చెప్పగా మరునాడు ఒక బోయ బాలుడు దర్శనానికి వచ్చాడని దానివల్లనే నేటికీ బోయలు ఇక్కడ పూజాదికాలు నిర్వహిస్తున్నారని చెబుతారు ప్రతి సంవత్సరం వైశాఖమాస త్రయోదశి నుండి విదియ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. వైశాఖ పౌర్ణమి నాడు రథోత్సవం కన్నుల పండువగా జరుగుతుంది. ఇతర

రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఇక్కడి స్వామి దర్శనానికి వచ్చి కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి దానంగాలతో మొక్కులు తీర్చుకుంటారు. ఆలయానికి సమీపంలో కృష్ణానది మధ్యభాగంలో నిజాం కొండ చూపరులను ఆకట్టుకుంటున్నది. దీన్ని నిజాం నవాబుల కాలంలో నిర్మించారు. ఈ కోటలో ఆంజనేయస్వామి గుడి, మసీదు బావిని చూడవచ్చు. ఈ క్షేత్రంలోని కోదండరామాలయం, జ్ఞానసరస్వతి ఆలయం, హయగ్రీవ శివాలయాలు ప్రసిద్ధిపొందాయి.

**పాగుంట (శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం)**

జోగుళాంబ గద్వాల జిల్లాలోని కాలూరు తిమ్మన్ దొడ్డి మండల కేంద్రానికి 25 కి. మీ. దూరంలో గద్వాల పట్టణానికి 35 కి. మీ. దూరంలో పాగుంట అనే గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కొండపై వెలసి ఉన్నాడు. పూర్వం ఈ గ్రామానికి "పండురంగని కుంట" అని పేరుండేది. కాలక్రమేణా పాగుంటగా మారిందని తెలుస్తోంది.

పేదల తిరుపతిగా ప్రసిద్ధిపొందిన క్షేత్రం ఇది. ఇక్కడ స్వామి ప్రకృతి ఒడిలో ఒక చిన్న కొండమీద వెలిసాడు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి భక్తులకు కొంగు బంగారమై కోరిన కోర్కెలు దీర్చే కోనేటిరాయుడై ప్రసిద్ధి చెందాడు. ఈ స్వామిని దర్శించి పూవులతో అలంకరించి స్వామి అనుగ్రహం కోసం ఎదురుగా కూర్చొని వేడుకుంటారు. స్వామి వారి ఆజ్ఞ ప్రకారం విగ్రహం పై నుండి విరులు జారితే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. అలా స్వామివారిపై నుంచి పూలు జారిపడకపోతే భక్తులు ఎటువంటి శుభకార్యాలు చేపట్టరు. ప్రతి సంవత్సరం దీపావళి రోజున బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. స్వామివారి కళ్యాణం, రథోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతాయి. భక్తులు జోగుళాంబ గద్వాల జిల్లానుండే కాక రాయచూరు పరిసర ప్రాంతాల నుంచి కూడా తరలి వచ్చి మొక్కులు చెల్లిస్తారు.

**ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు**

ఇది జిల్లా కేంద్రము నుండి సుమారుగా 15 కి. మీ. దూరంలో ఉంది. కృష్ణానదిపైన నిర్మించబడిన ఈ ప్రాజెక్టు వలన ఇటు గద్వాల ఆటు వనపర్తి జిల్లాల రైతులకు పాడి పంటలు పండించడంలో ఇదొక బృహత్తరమైన కార్యం కుడి ఎడమల కాలువల ద్వారా నీరు పంటల సాగుకు వెలుతూ ఉపయోగపడుతున్నది. అలాగే 64 గేట్లలో నిర్మించిన ఈ ప్రాజెక్ 9 టిఎంసిల సామర్థ్యమును కలిగి యుండి జలవిద్యుత్ ద్వారా కూడా రైతులకు ఉపయోగ పడుతున్నది.

అలాగే ఈ ప్రాజెక్ట్ పర్యాటక ప్రాంతముగాను సందర్శనీయ ప్రదేశముగా విరాజిల్లుతూ అటు కర్ణాటక తెలంగాణ ప్రాంత సందర్శకుల చేత నిరంతరం కూడా సందడిగా ఉంటుంది. చుట్టూ ఉన్న

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ఉద్యానవనములు అలాగే పడవ ప్రయాణాలు కూడా పర్యాటకులకు ఉత్సాహాన్ని కలిగిస్తున్నది. ఈ ప్రాజెక్టు నుండే మరో రెండు ఎత్తిపోతల పథకాలయిన నెట్టెంపాడు, గుడ్డెందొడ్డి రిజర్వాయర్లకు సాగునీటి కాలువల ద్వారా నీటినందిస్తూ అన్నదాతల ఆకలి దాహార్తులను తీర్చుతుంది.

**నదీ అగ్రహారం**

జిల్లా కేంద్రానికి 4 కి. మీ. దూరంలో ఉన్నటువంటి అత్యంత సుందర ప్రకృతి రమణీయ ప్రదేశము నదీ అగ్రహారం. అగ్రహారం అనే గ్రామ సమీపంలో కృష్ణానది ప్రవహిస్తున్నందు ఈ ప్రాంతానికి నదీ అగ్రహారం అనే పేరు వచ్చింది. చుట్టూ పచ్చని పంట పొలాలతో నదీ తీరానికి ఒడ్డున వెలసిన శివాలయం, వేంకటేశ్వరాలయం, ఆంజనేయస్వామి ఆలయం శ్రీ శంకరపీఠ మఠము మొదలగు క్షేత్రాలు ఈ నదీ ప్రదేశమున వెలసి నిరంతరం భక్తుల సందర్శనతో కోలాహాలంగా ఉంటుంది. పట్టణంలోని జనాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సందర్శకులకు ఇదొక మరచిపోలేని ప్రకృతి రమణీయ సుందర ప్రదేశము. నది మధ్యలో ఒక చిన్న బండరాతి గుట్టపై "రుద్రభీమలింగేశ్వర" లింగము ఉన్నది. అక్కడకు పడవలపై వెళ్ళి ప్రజలు పూజలు నిర్వహిస్తుంటారు. అలాగే ఈ ప్రదేశంలో ప్రతీ సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున పెద్ద ఎత్తున గౌరీశంకరుల లింగపూజ నదీహారతి పూజలు నిర్వహిస్తుంటారు. అశేష జనులు కార్తీక పౌర్ణమినాడు తెల్లవారు జామునే 4 గంటలకు నది స్నానం ఆచరించి దీపాలు వెలిగిస్తూ నదిమాతల్లికి పూజలు చేస్తుంటారు.

**ముగింపు**

నడిగడ్డగా పేరుగాంచి కృష్ణతుంగభద్ర నదుల మధ్యన వెలసిన జోగులాంబ గద్వాల యందలి వివిధ పుణ్యక్షేత్రాలు ప్రాముఖ్యతను సంతరించుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో వెలుగొందుతున్నాయి. అలాగే ఆ క్షేత్రాల స్థలపురాణాలను పరిశీలించినట్లయితే చాలా మహత్తరమైన చరిత్రను కలిగి కొలిచిన భక్తుల కోర్కెలు దీర్చేటి కొంగు బంగారమై వెలుగొందుతున్నాయి. అమ్మవారి ఆలయాలు స్వామివార్ల స్వయంభూ దేవాలయాలు ప్రాచీన కట్టడాలతో భాగమైన సోమనాద్రి నిర్మించిన మట్టికోట. గద్వాల సంస్థాన వైభవం, పర్యాటక ప్రదేశాలయిన బీచుపల్లి నదీ తీర ప్రదేశం, జూరాల ప్రాజెక్టు జలాశయం నదీ అగ్రహార ప్రదేశము గుర్రంగడ్డ జమ్ములమ్మ తల్లి పుట్టిన ప్రదేశము మొదలగు ప్రదేశాలు జోగులాంబ గద్వాల జిల్లాకు ఖ్యాతిని వైభవాన్ని చేకురుస్తున్నాయి. ఈ క్షేత్రాలు, పర్యాటక ప్రదేశాలు ఎందరో నూతన సందర్శకులకు మానసోల్లాసాన్ని కలిగిస్తూ చిరస్మరణీయంగా వెలుగొందుతున్నాయి.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

**ఆధార గ్రంథాలు**

భానుప్రకాశ్, అంబటి. హరినాగభూషణం, మేడిచర్ల. (సంపాదకులు) (2019). *జోగులాంబ గద్వాలజిల్లా ద్వాదశ పుణ్యక్షేత్రాలు* (పద్య సంకలనం). శ్రీరామ ఆఫ్ సెట్ ప్రింటర్స్.

హరినాగభూషణం, మేడిచర్ల. (2008). *పాగుంట వెంకటేశ్వర శతకము.* వాగ్దేవి ప్రింటర్స్.

నాగేశ్వరాచార్యులు, వి. (2019). *శ్రీ జోగులాంబాదేవి శతకము.* శ్రీరామ ఆఫ్ సెట్ ప్రింటర్స్.

ఈశ్వర రెడ్డి, ఉర. (2021). చెన్నకేశవ శతకము. కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్.

నాగేశ్వరాచార్యులు, వి. (2019). *మొల్లకల్రాయుని శతకం.* శ్రీరామ ఆఫ్ సెట్ ప్రింటర్స్.